రహదారులను శుభ్రంగా ఉంచాలి

జోనల్‌ కమిషనర్‌ ఉపేందర్‌రెడ్డి

గచ్చిబౌలి: రహదారులు శుభ్రంగా ఉండేలా పటిష్ట మైన చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి వెస్ట్‌ జోనల్‌ కమిషనర్‌ పి.ఉపేందర్‌ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం రాయదుర్గంలోని జేఆర్సీ సెంటర్‌, మల్కం చెరువు రోడ్డు, కేశవ్‌నగర్‌, ఆదర్శనగర్‌, ఫుట్‌పాత్‌లు, రహదారులను పరిశీ లించారు. రోడ్లపై చెత్త, వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని శానిటేషన్‌ అధికారులను ఆదేశించారు. పాదచారులు రోడ్డు దాటేందుకు జీబ్రా క్రాసింగ్‌ లేన్‌లను వేయాలన్నారు. కార్యక్ర మంలో వైద్యాధికారి డాక్టర్‌ నగేష్‌, ఎస్‌ఆర్‌పీలు పాల్గొన్నారు.

గోల్కొండ కోటలో ప్రత్యేక పూజలు

గోల్కొండ: గోల్కొండ కోటకు సోమవారం భక్తుల తాకిడి పెరిగింది. గోల్కొండ జగదాంబిక అమ్మవారి ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సం దర్భంగా మొదటి బోనానికి హాజరుకాని వారు సోమవారం పెద్ద సంఖ్యలో కోటకు తరలివచ్చారు. కాగా వచ్చిన వారు ముందుగా నగీనాబాగ్‌లోని నాగదేవత పుట్టకు పూజలు నిర్వహించారు. అనం తరం నగీనాబ్యారెక్స్‌లో బోనం కుండలు తయారు చేసుకోని కోటపైకి తరలివెళ్లారు. సాంప్రదాయ దుస్తుల్లో పలువురు మహిళలు శివసత్తులు వెం టరాగా ఎల్లమ్మతల్లి తమను చల్లగా చూడాలంటూ అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి



వైఎస్సార్‌ విగ్రహానికి పూలమాల వేస్తున్న రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్‌ నాయకులు దయానంద్‌

రాజేంద్రనగర్‌: సంక్షేమంతో వైఎస్‌ చరిత్రలో చెరగని ముద్ర వేశారని రంగారెడ్డి జిల్లా సీని యర్‌ కాంగ్రెస్‌ నాయకులు, మాజీ కౌన్సిలర్‌ కోరని దయానంద్‌ (డేవిడ్‌) అన్నారు. సోమవారం వైఎస్‌ఆర్‌ జయంతిని పురస్కరిం చుకుని బుద్వేల్‌ ఫిల్టర్‌ బెడ్‌ చౌరస్తాలోని వై.ఎ స్‌.రాజశేఖర్‌ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు పాల్గొన్నారు.

మణికొండలో..

మణికొండ: వైఎస్‌ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుం డెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వట్టినాగు లపల్లి మాజీ సర్పంచ్‌ అనంతరెడ్డి, నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్‌ పార్టీ అధ్యక్షుడు కె. అశో క్‌యాదవ్‌లు అన్నారు. సోమవారం ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంతో లక్షల మం దికి కార్పొరేట్‌ వైద్యాన్ని అందజేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు ముత్యంరెడ్డి, శిశుపా ల్‌సింగ్‌, రాఘవరెడ్డి, తారాసింగ్‌, సాయిలుయా దవ్‌, బాలరాజ్‌ముదిరాజ్‌, మల్లేష్‌యాదవ్‌, గణే ష్‌సింగ్‌, చంద్రయ్య, మాణ్యం యాదవ్‌, లక్ష్మణ్‌ రెడ్డి, శేఖర్‌, అరుణ్‌ముదిరాజ్‌ పాల్గొన్నారు.



వట్టినాగులపల్లిలో.. నివాళులు అర్పించిన నాయకులు

వివేకానందకాలనీలో..

శంషాబాద్‌: దివంగత నేత వైఎస్‌ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా సోమవారం కాంగ్రెస్‌ నేతలు, అభిమానులు ఆయనకు ఘనంగా నివా ళులర్పించారు. పట్టణంలోని వివేకానంద కాల నీలో ఉన్న వైఎస్సార్‌ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకులు అక్రమ్‌ఖాన్‌, జి.బి శ్రీధర్‌ తదితరులున్నారు.

హిందు వికాస్‌ ఆధ్వర్యంలో..

వివేకానంద కాలనీలో మహానేత వైఎస్సార్‌ విగ్రహం వద్ద స్థానిక హిందువికాస్‌ గణేష్‌ ఉత్సవ సమితి నేతలు జయంతి వేడుకలను నిర్వహించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్య క్షుడు దేవిరెడ్డి రఘునాథ్‌రెడ్డి, కమిటీ సభ్యులు సబ్జిరాజు, పృథ్వీ, లవకుశరెడ్డి, లక్ష్మణ్‌, చంద్రశే ఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌, ప్రవీణ్‌, సిద్దు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్‌లో..

అత్తాపూర్‌: రాజేంద్రనగర్‌ సర్కిల్‌ పరిధిలోని పలు ప్రాంతాల్లో వైఎస్‌ విగ్రహాలకు పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్‌ పార్టీ సీనియర్‌ నాయకులు మంగళారం గోవర్ధన్‌ రెడ్డి ఆధ్వర్యంలో అత్తా పూర్‌ కాంగ్రెస్‌ పార్టీ కార్యాలయంలో వైయ స్సార్‌ జయంతి వేడుకలు చేసుకున్నారు. కార్య క్రమంలో రవీందర్‌గౌడ్‌, జనార్ధన్‌రెడ్డి, రమాదే వి, కిషోర్‌, శ్రీకాంత్‌ రెడ్డి తదితరులున్నారు.



వివేకానందకాలనీలో .. నివాళులర్పించిన కాంగ్రెస్‌ నాయకులు



హిందు వికాస్‌ ఆధ్వర్యంలో వైఎస్సార్‌ జయంతి వేడుకలు

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతి



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్‌ శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి: శంషాబాద్‌ మండలాన్ని అక్షయపాత్రలో కలపకుం డా చూడాలంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సోమవారం మైలార్‌దే వ్‌పల్లి డివిజన్‌ కార్పొరేటర్‌ తోకల శ్రీనివాస్‌రెడ్డి వినతి పత్రం అంద జేశారు. శంషాబాద్‌కు చెందిన మిడ్‌ డే మీల్స్‌ కార్మికులనే కొనసా గించేలా చూడాలని నాంపల్లి బీజేపీ కార్యాలయంలో కిషన్‌ రెడ్డిని కలిశారు. గతంలో నాలుగు మండలాలు (శేరిలింగంపల్లి, మొయి నాబాద్‌ ,గండిపేట్‌ ,రాజేంద్రనగర్‌)లను అక్షయ పాత్రకు ఇవ్వడం జరిగింది. జూలై రెండవ తేది నుండి శంషాబాద్‌ మండలాన్ని అక్ష యపాత్రకు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకో వాలని కేంద్ర మంత్రిని కోరినట్లు కార్పొరేటర్‌ తెలిపారు.

నేడు విద్యుత్‌ ఉండని ప్రాంతాలు

బండ్లగూడ: హిమాయత్‌సాగర్‌ విద్యుత్‌ సబ్‌స్టేషన్‌ పరిధిలోని పలు ఫీడర్లలో మంగళవారం విద్యుత్‌ సరఫరాలో అంతరాయం కలుగనుందని ఏఈ పి.శ్రీనివాస్‌ ఒక ప్రకటనలో తెలిపారు. కాళీ కానగర్‌ ఫీడర్‌ పరిధిలో.. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు భవానీనగర్‌ కాలనీ, లిబ్‌డమ్‌ విల్లాస్‌ తదితర ప్రాంతాల్లో విద్యుత్‌ ఉండదన్నారు.

ఎలక్ట్రీషియన్‌ కోర్సులో ఉచిత శిక్షణ

శంషాబాద్‌ రూరల్‌: మండలంలోని ముచ్చింతల్‌ శివారులో ఉన్న స్వర్ణ భారత్‌ ట్రస్టు ఆధ్వర్యంలో అసిస్టెంట్‌ ఎలక్ట్రీషియన్‌ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్వర్ణ భారత్‌ ట్రస్టు, నాబార్డ్‌ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సౌకర్యం ఉంటుందన్నారు. 18 ఏళ్ల నుంచి 35 ఏళ్ల వయస్సు ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకో వాలన్నారు. 60 రోజుల శిక్షణ కాలం ఉంటుందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్‌, ఉచితంగా టూల్‌కిట్స్‌ అంద జేస్తామన్నారు.

సీజనల్‌ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం



మాట్లాడుతున్న మేయర్‌ లతాప్రేమ్‌గౌడ్‌

బండ్లగూడ: సీజనల్‌ వ్యాధుల పట్ల ప్రజలకు అవగా హన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్‌ కార్పొరేషన్‌ మేయర్‌ మిద్దెల లతాప్రేమ్‌గౌడ్‌ అన్నారు. సోమవారం ప్రీవెన్షన్‌ ఈజ్‌ బెటర్‌ దెన్‌ క్యూర్‌ అనే థీమ్‌తో హిమాయత్‌సాగర్‌ కౌన్సిల్‌ సమావేశ మందిరంలో పురపాలక శాఖ, ఆరోగ్య శాఖ అధికారులతో సీజనల్‌ వ్యాధులపై (డెంగ్యూ, మలేరియా) తీసుకోవాల్సిన చర్యలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి మేయర్‌ లతాప్రేమ్‌గౌడ్‌, డిప్యూటీ మేయర్‌ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. వారు మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై ప్రతి డివిజన్‌లో ఇంకా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. దోమలు పెరగకుండా మున్సిపల్‌ సిబ్బందితో పాటు ప్రజలు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రోడ్లపై చెత్తను పడవే యకుండా ఆటోలకు ఇవ్వాలని, రోడ్లపై వేయడం వల్ల అంటు వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. అనంతరం కమిషనర్‌ బి.శరత్‌చం ద్ర మాట్లాతూ శానిటేషన్‌ సిబ్బంది ప్రతి రోజు ఎం తో కష్టపడుతూ పరిసరాలను శుభ్రం చేస్తున్నారని, పరిసరాల పరిశుభ్రతే శ్రీరామరక్ష అని అన్నారు. మెడికల్‌ ఆఫీసర్‌ డాక్టర్‌ పద్మ, ఎస్‌యూవో శ్రీని వాస్‌, జీహెచ్‌వో విమల, డాక్టర్‌ షర్ఫుద్దీన్‌, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ నరేష్‌, సీనియర్‌, జూనియర్‌ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, ఏఎన్‌ఎంలు, శానిటరీ జవాన్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

బండ్లగూడ: ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుం టామని గండిపేట మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ విక్రమ్‌రెడ్డి అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సి పల్‌ కార్పొరేషన్‌ పరిధిలోని హిమాయత్‌సాగర్‌ సర్వే నంబర్‌ 37, కిస్మత్‌పూర్‌ 132 సర్వే నంబర్‌లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను సోమవారం కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మా ణాలు చేపడితే క్రిమినల్‌ కేసులు పెడతామని ఆయన హెచ్చరించారు.

సంఘీగూడలో..

శంషాబాద్‌ రూరల్‌: మండలంలోని సంఘీగూడలో సర్వే నంబరు 118లో కొన్నేళ్ల కిందట ప్రకృతి పల్లె వనం ఏర్పాటు చేశారు. దీని చుట్టూ ఖాళీ స్థలంలో కొందరు ఇటీవల ప్రీకాస్టు గోడలు నిర్మించారు. సమాచారం అందుకున్న పంచాయతీ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిం చారు. వనం చుట్టూ ఉన్న ప్రహరీని కూల్చి వేశారు. వనంలో ఉన్న హద్దురాళ్లను తొలగించారు. ఇదిలా ఉండగా.. ప్రభుత్వ స్థలంలో కబ్జాలను అడ్డుకో వాలని స్థానికులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.



ప్రభుత్వ స్థలంలో నిర్మాణాన్ని కూల్చివేస్తున్న రెవెన్యూ అధికారులు

దరఖాస్తుల ఆహ్వానం

విజయనగర్‌కాలనీ: జర్మనీలో నర్సింగ్‌ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర ప్రభు త్వ ఆధ్వర్యంలోని టాంకాం(తెలంగాణ ఓవర్సీస్‌ మ్యాన్‌పవర్‌ కంపెనీ) సంస్థ జనరల్‌ మేనేజర్‌ కె. నాగభారతి సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు. గుర్తింపు పొందిన ఆసుపత్రులలో నర్సిం గ్‌, ఐసీ యూ, బేరియాట్రిక్స్‌, ఆర్థోపెడిక్‌, సైకియాట్రి, కార్డియాలజీ, నియోనాటల్‌, సర్జికల్‌ తదితర విభాగాలలో పని చేయుటకు ఆయా రంగాల్లో 1 నుంచి మూడు సంవత్సరాల అను భవంతో పాటు జర్మనీ భాష తెలిసి ఉండాల న్నారు. ఆసక్తి ఉన్న వారు ఇతర వివరాలకు 89190 47600, 9908830438 లలో సంప్రదించవచ్చు.

మినరల్‌ వాటర్‌ప్లాంట్‌ ప్రారంభం

శేరిలింగంపల్లి: ప్రతి ఒక్కరూ స్వయం ఉపా ధితో ఆర్థికంగా ఎదగాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్‌ రాగం నాగేందర్‌యాదవ్‌ సూచిం చారు. శేరిలింగంపల్లి డివిజన్‌లోని రాజీవ్‌గృహ కల్ప బ్లాక్‌-6లో నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్‌ వాటర్‌ప్లాంట్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్‌ గౌరవ అధ్యక్షుడు వీరేశంగౌడ్‌, స్థానిక నాయ కులు శ్రీకళ, కృష్ణారెడ్డి, గోపాల్‌యాదవ్‌, రవి యాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌కు స్వాగతం పలికిన నాయకులు



రాయదుర్గం: హర్యానా గవర్నర్‌ దత్తాత్రేయకు గచ్చిబౌలి కార్పొరేటర్‌ గంగాధర్‌రెడ్డి, బీజేపీ నాయకులు సోమవారం స్వాగతం పలికారు. సోమవారం ఆయన నానక్‌రాంగూడకు వచ్చిన సందర్భంగా కలిసి పుష్పగుచ్ఛాలను అం దజేశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ అంద రినీ పేరుపేరునా పలకరించారు. ఆయన్ని కలి సిన వారిలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వసంతకుమార్‌యాదవ్‌, అశోక్‌, మీన్‌లాల్‌సిం గ్‌, నాగులుగౌడ్‌, మనోహర్‌, ఆకుల లక్ష్మణ్‌, శ్రీధర్‌ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించండి

గచ్చిబౌలి: గుల్షన్‌నగర్‌, వడ్డెర బస్తీలలో కొండాపూర్‌ కార్పొరేటర్‌ షేక్‌ హమీద్‌పటేల్‌ సోమవారం పర్యటించారు. స్థానికులు మాట్లా డుతూ పలుచోట్ల స్ట్రీట్‌ లైట్లు వెలగడం లేదని, విద్యుత్‌ వైర్లు కిందకు వేలాడుతున్నాయని, రోడ్డు వేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

పచ్చదనం పెంపొందించాలి : ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌



మణికొండలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌

మణికొండ: కాంక్రీట్‌ జంగిల్‌గా మారుతున్న మున్సిపాలిటీలలో వీలైనంత ఎక్కువగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరు కనీసం రెండు మొక్కలను నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు అనం త పద్మనాభస్వామి దేవాలయం రోడ్డులో ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన మున్సిపల్‌ చైర్మన్‌ కె. నరేందర్‌ముది రాజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పచ్చదనం పెంపునకు ప్రభుత్వం కృషి చే స్తోందని, ప్రజలు తమ బాధ్యతగా మరిన్ని మొక్కలు నాటి పెంచాల్సిన అవసరం ఉంద న్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌ కమిష నర్‌ డి. ప్రదీప్‌కుమార్‌, డీఈ దివ్యజ్యోతి, బీఆర్‌ఎస్‌ మున్సిపల్‌ ఫ్లోర్‌ లీడర్‌ కె. రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్‌లు బి.శ్వేతకిరణ్‌కు మార్‌, డి. పురుషోత్తం, పి.శైలజ, కావ్య శ్రీరాములు, నవీన్‌కుమార్‌, కోఆప్షన్‌ సభ్యులు జె.లక్ష్మీరాములు, తాజుద్దీన్‌, నాయకులు యాలాల నరేష్‌, బి.ముత్యాలు, బషీర్‌, లక్ష్మీశ్రీ, లతాగౌడ్‌, రూపారెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూతనివ్వాలి



నోట్‌ పుస్తకాలను పంపిణీ చేస్తున్న మేయర్‌ లతాప్రేమ్‌గౌడ్‌

బండ్లగూడ: ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు చేయూతనందించేం దుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్‌ కార్పొరేషన్‌ మేయర్‌ లతాప్రేమ్‌గౌడ్‌ అన్నా రు. హైదర్షాకోట్‌ దర్గా ఖలీజ్‌ఖాన్‌ ప్రాథమిక పాఠశాలలో సోమవారం సత్య సుందర్‌ హెల్పింగ్‌ హ్యాండ్స్‌ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగ్స్‌, నోట్‌ బుక్స్‌ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మేయర్‌ లతాప్రేమ్‌గౌడ్‌, డిప్యూటీ మేయర్‌ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకో వాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌ అస్లాం, టింకురెడ్డి, నాయకులు సంగారెడ్డి, దశరథ్‌ పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

శంషాబాద్‌: ఎన్నికల సమయంలో ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ కిసాన్‌మోర్చా నాయ కులు డిమాండ్‌ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్‌ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేయాలన్నారు. రైతు భరోసాకు ఆంక్షలు లేకుండా పండించిన ప్రతి ఎకరాకు గిట్టుబాటు ధర కల్పించాల న్నారు. అదే విధంగా కౌలు రైతులకు కూడా రైతు భరోసాను అమలు చేయాల న్నారు. రైతు కూలీలకు ఏడాది 12 వేల చొప్పున ఇచ్చిన హామీని నెరవేర్చా లన్నారు. ప్రధాని పంటల బీమా యోజను రాష్ట్రంలో కూడా అమలు చేయాలన్నారు. వినతి పత్రం అందేసిన వారిలో రాష్ట్ర కిసాన్‌ మోర్చా ఉపాధ్యక్షుడు నరసింహా రెడ్డి, శంషాబాద్‌ కిసాన్‌ మోర్చా అధ్యక్షుడు ఎం. మహిపాల్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, దేవేం దర్‌, విజయభాస్కర్‌ , అమరేందర్‌రెడ్డి, ధన్‌పాల్‌రెడ్డి తదితరులున్నారు.



తహసీల్దార్‌ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

డ్రైనేజీ పనులు ప్రారంభం

బండ్లగూడ: పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకీకరి స్తున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్‌ కార్పొరేషన్‌ మేయర్‌ లతాప్రేమ్‌గౌడ్‌, డిప్యూటీ మేయర్‌ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. కార్పొరేషన్‌ పరిధిలోని 14వ డివిజన్‌లో రూ.30 లక్షలతో డ్రైనేజీ పను లను కార్పొరేటర్‌ ఆసియాభాజాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బండ్లగూడ జాగీరు మున్సి పల్‌ కార్పొరేషన్‌ పరిధిలో రోజు రోజుకు జనాభా పెరిగిపోతుందన్నారు. నగరానికి కూతవేటు దూరంలో ఉండడంతో చాలా మంది ఈ ప్రాంతాల్లో నివసించేందుకు ఇష్ట పడుతున్నారన్నారు. కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నా మన్నారు. నాయకులు, కార్యకర్తలు, కాలనీ లవాసులు పాల్గొన్నారు.



డ్రైనేజీ పనులను ప్రారంభించిన మేయర్‌ లతాప్రేమ్‌గౌడ్‌, డిప్యూటీ మేయర్‌ రాజేందర్‌రెడ్డి

ఉమ్రాకు బయలుదేరిన యాత్రికులు



శంషాబాద్‌ ఎయిర్‌పోర్టులో ఉమ్రా యాత్రికులు

శంషాబాద్‌: హైదరాబాద్‌, కర్నూలు, గుల్బర్గాకు చెందిన యాభై మంది యాత్రికులు శంషాబాద్‌ విమానాశ్రయం నుంచి సోమవారం సాయంత్రం ఉమ్రా యాత్రకు బయలుదేరారు. వారి కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు ఈ సందర్భంగా పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మరో రెండు బృందాలు త్వరలో బయలుదేరుతాయి.

పరీక్ష ప్యాడ్‌లు అందజేత



విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు పంపిణీ చేసిన హిందు వికాస్‌

శంషాబాద్‌: పేద విద్యార్థులకు హిందు వికాస్‌ గణేష్‌ ఉత్సవ సమితి అండగా నిలుస్తోందని సమితి అధ్యక్షుడు దేవిరెడ్డి రఘు నాథ్‌రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని శారదా విద్యామం దిర్‌, జ్ఞాన సరస్వతి పాఠశాలల్లో 900 మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులు, బిస్కెట్లు అందేశారు. ఇటీవల ఇం జనీరింగ్‌ చదువుతున్న విద్యార్థినికి కూడా తమవంతు ఆర్థిక సహ కారం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సమితి నాయకులు సబ్జిరాజు, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

వనమహోత్సవం.. స్థల పరిశీలన

మణికొండ: వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని నార్సింగి మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్‌, కమిషనర్‌ టి. ప్రవీణ్‌కుమార్‌రెడ్డిలు అన్నారు. సోమవారం వారు మున్సిపా లిటీ పరిధిలోని నార్సింగి, కోకాపేట, మంచిరేవుల వార్డులలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మొక్కలను పెంచాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కార్యక్ర మంలో డీఈ నరసింహారాజు, ఏఈ శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న యువకుడు మృతి

అత్తాపూర్‌: ఆర్థిక ఇబ్బందులతో ఓ యువకుడు ఉరివేసుకున్న ఘటనలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అత్తాపూర్‌ పోలీసులు తెలిపిన ప్రకారం.. బాబానగర్‌ ప్రాంతానికి చెందిన సర్ఫరాజ్‌ (20) కూలీ. ఇటీవల అతని తండ్రి షేక్‌ హలీం మృతి చెందడంతో కుటుంబ భారం సర్ఫరాజ్‌పై పడింది. రోజూ పని దొరకకపోవడంతో ఇల్లు గడవడం ఇబ్బందిగా మారింది.దీంతో మానసిక వేదనకు గురైన సర్ఫరాజ్‌ ఇంట్లో ఉరేసుకున్నాడు. గమ నించిన కుటుంబ సభ్యులు వెంటనే ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మరణించాడు. పోస్టుమార్టం అనంతరం సోమవారం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మజ్లిస్‌ విధానాల వల్లే పార్టీకి ఆదరణ: ఎమ్మెల్యే కౌసర్‌

గోల్కొండ: మజ్లిస్‌ పాటిస్తున్న విధానాల వల్లే పార్టీకి ఆదరణ పెరుగుతుందని ఎమ్మెల్యే కౌసర్‌మొహియుద్దీన్‌ అన్నారు. సోమవారం ఆయన టోలిచౌకీ మెరాజ్‌ కాలనీలోని ఆయన కార్యా లయంలో మజ్లిస్‌ నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ప్రత్యే కంగా ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు క్రమం తప్పకుండా నియోజకవర్గంలో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటున్నాన న్నారు. ప్రస్తుతం నానల్‌నగర్‌, టోలిచౌకీ, గోల్కొండ డివిజన్లలో వరద నీటి కాలువ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని ఈ విష యంపై తాను బల్దియా కమిషనర్‌ దృష్టికి తెచ్చి వాటిని యుద్ధప్రా తిపదికన పూర్తి చేయాలని కోరానన్నారు.

లక్షలు వెచ్చించారు.. వదిలేశారు

శిథిలావస్థకు చేరిన మోడ్రన్‌ మూత్రశాలలు





మియాపూర్‌లో తలుపులు విరిగిపోయి అపరిశుభ్రంగా ఉన్న మూత్రశాలలు



- నీటి సౌకర్యం లేక దుర్వాసన
- పట్టించుకోని అధికారులు

మియాపూర్‌: ప్రధాన రహదారులలో జీహెచ్‌ఎంసీ మోడ్రన్‌ మూత్రశాలలను ఏర్పాటు చేసింది. పనుల నిమిత్తం వివిధ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులుపడకుండా ఉండేలా ఏర్పాటు చేశారు. కానీ మూత్రశాలల నిర్వహణపై అధికారుల పట్టింపులేమితో నిరుపయోగంగా మారాయి. వాటి నిర్వహణ కోసం ప్రతి సంవ త్సరం లక్షల రూపాయల నిధులు కేటాయిస్తున్నా ఉపయోగం లేకుండా పోయింది.

- మియాపూర్‌లోని ప్రధాన రహదారులు, బస్టాప్‌ దగ్గర, ప్రధాన సర్కిళ్లలో గతంలో మోడ్రన్‌ మూత్రశాలలు ఏర్పాటు చేశారు. నిర్వహణ లేమితో పలు ప్రాంతాల్లోని మరుగుదొడ్లు, శిథి లావస్థకు చేరుకున్నాయి.
- మియాపూర్‌లో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మూత్రశాలలకు నీటి సౌకర్యం లేకపోవడంతో అపరిశుభ్రంగా తయారయ్యాయి. దుర్వాసన వెదజల్లుతున్నాయి. కొన్ని చోట్ల మరుగుదొడ్ల తలుపులు విరిగిపోయాయి.
- దీంతో పలువురు బహిరంగ మూత్ర విసర్జన చేస్తుండడంతో ప్రధాన రహదారుల వెంబడి దుర్వాసనతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతమంతా అపరిశుభ్రం గా మారడంతో స్థానికులు అసౌకర్యానికి గురవుతున్నారు.
- ఏటా మూత్రశాలల నిర్వహణకు లక్షలాది రూపాయలు కేటాయిస్తున్నా ఆ నిధులు పక్కదారి పడుతున్నాయని, తద్వారా మూత్రశా లలు శుభ్రంగా ఉండడం లేదని ప్రజలు విమర్శి స్తున్నారు.
- మూత్రశాలల శుభ్రత, సబ్బులు, శానిటైజర్‌ తదితర సదుపాయాలు కల్పిస్తామని చెప్పి పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఆ దిశగా చేయలేదు. వస్తువులు తుప్పుబట్టిపోయి పాడవు తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.